నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

కిడ్నాప్ కేసు నమోదు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం కిడ్నాప్ కేసు నమోదు అయినట్లుగా సాగర్ ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు. సాగర్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్ల మండల పరిధిలోని పశ్యామల గ్రామానికి చెందిన హరిచంద్ర అదే గ్రామంలో గతంలో జరిగిన ఘర్షణల కారణంగా ప్రస్తుతం కనగల్లులో ఉంటున్నాడు. హరిచంద్ర పింఛన్ కోసం నాగార్జునసాగర్ రావడంతో సమాచారం తెలుసుకున్న ప్రత్యర్థులు తన భర్తను కిడ్నాప్ చేసినట్టు హరిచంద్ర భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ మండలం నర్సింగ్ బట్ల, దోమలపల్లి గ్రామాలలో రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మండల ఆర్ఐ, నల్లగొండ రేషన్ డీలర్ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి ,మండల అధ్యక్షుడు కోటగిరి సూర్యనారాయణ , నర్సింభట్ల డీలర్లు చంద్రశేఖర్ సరిత రాములు, దోమలపల్లి డీలర్ శ్రీనివాస్, ఆనంద్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి





నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతిని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నరసింహ, వంటే పాక కృష్ణ, గుడుగుంట్ల బుచ్చి రాములు, మర్రి వెంకటయ్య, చౌగోని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య యాదవ్ జయంతి సందర్భంగా నకిరేకల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గుండెబోయిన యాదగిరి యాదవ్, ఆరాల వెంకన్న యాదవ్, కదిరి రమేష్ యాదవ్, ఏశబోయిన కొమరయ్య యాదవ్, కంబాల సోమయ్య యాదవ్, జంగిలి శంకర్ యాదవ్, కొండ అంజమ్మ, కుందారపు మల్లేష్ యాదవ్, మండల బాలకృష్ణ యాదవ్, ఏశబోయిన జనార్దన్ యాదవ్, కొమ్ము కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : జిల్లా కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో గల దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు యాదవ్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ జిల్లాయువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమరయ్య అని యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా స్థానిక యాదవ సంఘ భవనంలో యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కోమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లతో కలిసి మాట్లాదారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి దొర, దేశముఖులకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్యను స్ఫూర్తిగా తీసుకొని నేడు సామాజికంగా దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని అలా చేసినప్పుడే దొడ్డి కొమరయ్య గారి ఆశయాలు సాధించినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్ దొంకల వెంకటేశ్వర్లు, జానపాటి శ్రీనివాస్, యాదవ యువజన సంఘం నాయకులు గంగుల బిక్షం, బచ్చనబోయిన మహేష్ సిరబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో సమస్యలు రానివ్వం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోరింకలపల్లి, చీమల గడ్డ, తాటికల్, నెల్లిబండ, టేకులగూడెం, ఒగోడు గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నధాన్యం సాగును ప్రోత్సహిస్తుందన్నారు. సన్నధాన్యాన్ని సాగు చేస్తున్న రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. రైతులు సన్నధాన్యాన్ని సాగు చేయాలన్నారు. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. మధ్య దళారీలను నమ్మవద్దని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని గోరింకలపల్లి, చందుపట్ల, నోముల గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్. కె .జమీరుద్దీన్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎస్. కె. జాన్మియా, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దాసరి వీరార్జున్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నకిరేకంటి నరేందర్, నాయకులు గాధగోని కొండయ్య, పిఏసిఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ఒక్కరైతు అధైర్యపడవద్దు :ఎమ్మెల్యే



కేతపల్లి : ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏ ఒక్క రైతు అధైర్యపడవద్దని ఎక్కడా సమస్యలు రానివ్వం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చివరి బస్తా వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మిల్లర్లు పొరపాట్లకు తావు లేకుండా చూడాలి అని చెప్పారు. రైతుల్ని ఇబ్బందిపెట్టాలని చూసే దళారులపై క్రిమినల్ చర్యలు తప్పవ్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీచైర్మెన్ గుత్తా మంజుల డీసీఎంఎస్‌చైర్మెన్ బోల వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ నగరికల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ లతీఫ్ బై ముత్తయ్య వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ రైతు ప్రభుత్వం

- ఎమ్మెల్యే బీఎల్ ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని..ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అవంతి పురం మార్కెట్ కమిటీ యార్డులో సన్న బియ్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతనంగా ఐకెపి సెంటర్స్ ప్రారంభించడం జరుగిందన్నారు.అలాగే రైతులకు మద్దతు ధర అందించడంతో పాటు 500 రూపాయలు బోనస్ కూడా అందజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని చెప్పారు. దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, బసవయ్య, పొదిలా శ్రీనివాస్, ఏ డి ఏ దేవ్ సింగ్, ఏవో సైదా నాయక్,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ- నకిరేకల్



పర్యావరణాన్ని కాపాడాలంటూ ఉద్యమిస్తున్న హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై చేస్తున్న గుండాగిరి ఎంతవరకు సమంజసమని, విద్యార్థులు, ప్రొఫెసర్లు అని చూడకుండా లాఠీలతో వీరంగం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పరకాష్టకు నిదర్శనమన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక పోలీసుల రాజ్యమా అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. బషీర్ బాగ్ లో 21 ఏళ్ల కిందట విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని న్యాయ పోరాటానికి దిగిన విద్యార్థులపై, రైతులపై ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా కాల్పులు జరిపిందని, అదేవిధంగా అంగన్వాడి మహిళలను గుర్రాలతో తొక్కించింది చంద్రబాబు సర్కారేనని, అదే ధోరణిలో ఇప్పుడు రేవంత్ రెడ్డి హెచ్ సీ యు విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తున్నారని, గురు శిష్యులు అదే ధోరణిలో అవలంబిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న లాఠీ దెబ్బలను, పోలీసు దమనకాండను యావత్ తెలంగాణ సమాజం గుర్తుపెట్టుకుని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వానికి వడ్డీతో సహా చెల్లిస్తుందని హెచ్చరించారు. ఆదాయం పెంచుకోవాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ వ్యతిరేక నిర్ణయం తీసుకొని జీవో జారీ చేసిందని మండిపడ్డారు. 10 ఏళ్ల పాటు అధికారంలోనున్న కేసీఆర్ ప్రభుత్వం ఆ 400 ఎకరాలు హైదరాబాద్ విశ్వవిద్యాలయ భూములని, ఆ భూముల్లో అరుదైన జంతువృక్ష జాతులు నివసిస్తున్నాయన్న కారణంతో ఆ భూములను కేసీఆర్ ప్రభుత్వం కాపాడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల విలువైన భూములను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మేందుకు ప్రయత్నిస్తుందన్నారు. హెచ్ సీయూ భూములను రక్షించాలంటూ సినీ ప్రముఖులు పర్యావరణ ప్రేమతో ప్రతిపక్ష నేతలు ఒకటిగా సంఘటితమై పిడికిలి బిగించాలన్నారు. హెచ్‌సీయూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. హైడ్రా, మూసి పేరుతో పేదలను, పక్షులను, జంతువులను రేవంత్ సర్కార్ వదిలిపెట్టడం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ రావు, నాయకులు పల్లె విజయ్, రాచకొండ వెంకన్న, యానాల లింగారెడ్డి, రాచకొండ శ్రవణ్, దైద పరమేశం, గుర్రం గణేష్, శెట్టిపల్లి జానయ్య పాల్గొన్నారు.

ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

- సీఐ ఆదిరెడ్డి

నవతెలంగాణ-చండూరు



సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోవాలని చండూరు సిఐ ఆదిరెడ్డి,ఎస్సై వెంకన్న గౌడ్ లు తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలో 16వ నెల సరుకులు పంపిణీ చేసి మాట్లాడారు. నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, గణేష్ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో మూసీ రోడ్డు గీతా మందిరం దగ్గర లో ఉన్న రేషన్ దుకాణం వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మెన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, రాచకొండ సునీల్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చౌగోని రాములమ్మ సైదులు, యాసారపు లక్ష్మి వెంకన్న, గర్షకోటి సైదులు, చౌగోని అఖిల లక్ష్మణ్, పోతుల సునిత రవీంధర్, మట్టిపల్లి కవిత వీరేందర్, గాజుల సుకన్య నాయకులు లింగాల వెంకన్న, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గతేడాది స్పాట్ వాల్యుయేషన్ రెమ్యునరేషన్ ఇవ్వండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గతేడాది పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ ఎడాదైన చెల్లించకపోవడం విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని, వెంటనే చెల్లించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు.గురువారం మిర్యాలగూడలో విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాది స్పాట్ రెమ్యూనరేషన్ ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్న తరుణంలో వాటిని చెల్లించకుండా మళ్ళీ ఈ ఏడాది స్పాట్ వాల్యుయేషన్ కు హాజరు కావాలని ఆర్డర్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మొదట గత ఏడాది స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు చెల్లించాలని లేని పక్షంలో స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరిస్తామని చెప్పారు.సంవత్సర కాలం వరకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని కోరారు.అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ పై స్పందించి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారంనల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఇందూరు సాగర్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన తోపాటు వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ . ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బీజేపీకి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు.చత్తీస్గఢ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు.ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొమ్మిడి నగేష్, బి. వి చారీ, రావుల వీరేశం, గండు నగేష్, చింతల వెంకట రమణ, బొమ్మపాల అశోక్, కత్తుల లింగస్వామి,బొల్లెద్దు రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్సీ అగ్రికల్చరల్ కళాశాలను వెనక్కి తీసుకురావాలి

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ డిమాండ్

నవతెలంగాణ-త్రిపురారం

నాగార్జున సాగర్ నియోజక వర్గం కు కేటాయించిన బీఎస్సీ అగ్రికల్చరల్ కళాశాల ను వెనక్కు తీసుకుని రావాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కంపసాగర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఆయన సందర్శించారు. అనంతరం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో కంపసాగర్ పరిధిలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం ,అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల ఇప్పటికే ఉండగా తాను ఎమ్మెల్యే గా ఉన్నాప్పుడు బీ ఎస్సీ అగ్రికల్చరల్ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరగా సీఎం కేసీఆర్ కళాశాల మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కంప సాగర్ కు మంజూరైన అగ్రికల్చరల్ డిగ్రీ కళాశాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కన్నువేసి దాన్ని హుజూర్ నగర్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి ను బీఎస్సీ అగ్రికల్చరల్ డిగ్రీ కళాశాల ను తమ నియోజక వర్గం కు కేటాయించాలని కోరగా దాన్ని మళ్ళీ సీఎం రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ కు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నాగార్జున సాగర్ నియోజక వర్గం లో ఇన్ని ఏళ్ల కాంగ్రెస్ పాలన ఒక్క డిగ్రీ కళాశాల అయిన మంజూరు చేయగలిగారా అని వచ్చిన కళాశాల పక్కా నియోజక వర్గం వారు తీసుకెళ్తుంటే ఎమ్మెల్యే జై వీర్ కానీ



ఎంపీ రఘు వీర్ రెడ్డి కానీ మాజీ మంత్రి జానా రెడ్డి కానీ ఆపలేకపోవడం ఏంటని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ నియోజక వర్గం కు ఈ కళాశాలను వస్తే ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని దాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్చిపోయారన్నారు. తక్షణమే బీ ఎస్సీ అగ్రికల్చరల్ డిగ్రీ కళాశాల ను నాగార్జున సాగర్ కు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికి కూడా వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శవెంకటా చారి, రైతు బంధు మాజీ జిల్లా సభ్యుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బైరంకృష్ణ, నగరి శ్రీను, ఎల్లయ్య, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ వెంకన్న యాదవ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో గల శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా నేడు పట్టణ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కంటి వైద్య సహాయ నిపుణులు వికాస్ కుమార్ తెలిపారు. నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీలో మద్యంబార్‌కు నోటిఫికేషన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రద్దయిన ఒక బార్ కు దరఖాస్తు చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసినట్లుజిల్లా ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ అధికారి బి. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 26. సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేయుటకు అప్లికేషన్ ఫారం తో పాటు రూ. 1,00,000 విలువగల చాలాన్, డిడి., (3) కలర్ పాస్ ఫోటోలు, దరఖాస్తుదారు సంతకం చేసిన ఆధార్ కార్డు కాపీ లేదా పాన్ కార్డు కాపీ జత చేయవలెను. ఒక దరఖాస్తుదారుడు తగిన చాలాన్/ డిడిలను జతపరుస్తూ ఎన్ని దరఖాస్తులు ఐనా ఇవ్వవచ్చు అని పేర్కొన్నారు.. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో వారి సంవత్సరిక ఎక్సైజ్ ట్యాక్స్ రూ.42 లక్షలు, 21 సంవత్సరాలు వయసు పైబడిన వారు ఎవరైనా దరఖాస్తు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.' ఈనెల 29. న ఉదయం 11 గంటలకు కలెక్టర్ చే లాటరీ పద్ధతి ద్వారా బార్ కేటాయించనున్నట్టు పేర్కొన్నారు.

హెచ్‌సీయూ భూములపై...

సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని స్వాగతిస్తున్నాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

హెచ్‌సీయూ భూములపై సుప్రీంకోర్టు స్టే విధించడాన్నిస్వాగతిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై సుప్రీంకోర్టు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరగుతున్న విధ్వంసాన్ని, చెట్లను నరకడాన్ని ఆపాలని చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని చాల సీరియస్‌గా హెచ్చరించి స్టే విధించిందని పేర్కొన్నారు.. దీనిపై ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ హర్షిస్తుందని పేర్కొన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ 400 ఎకరాలను కార్పొరేట్ శక్తులకు అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ, నియంతృత్వ చర్యలను ఆపాలి. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ కి కేటాయించాలని కోరుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల పోరాటాల ద్వారా వల్లనే ఈ స్టే విధించారని పోరాడిన విద్యార్థి లోకానికి ,ప్రజా సంఘాల కు ప్రజాతంత్ర ఉద్యమానికి జేజేలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఏఎస్పీ మౌనిక

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



నిరుద్యోగ యువతీ యువకులందరూ కూడా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జిల్లాలో చేపడుతున్నటువంటి యువతేజం మెగా జాబు మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. బుధవారం రాత్రి కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నంనేని పల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నటువంటి యువతీ యువకులు అదరు కూడా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందాలని జిల్లాకు వందల రకాల కంపెనీలు వస్తున్నాయని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న యువతీ, యువకులు అదరు కూడా అర్హులని పోలీస్ చట్టాల పైన భద్రత పైన ఎస్సీ ,ఎస్టీ కేసులపైన ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే విలేజ్ పోలీసును సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పాల్గొనాన్రు.

అక్రమ మెట్ల నిర్మాణాన్ని తొలగించాలనివినతి

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని చల్మెడ గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమంగా మెట్ల నిర్మాణం చేపట్టిన కట్టడాలను తొలగించాలని గ్రామస్తులు గురువారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శికి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన రహదారి తో పాటు గ్రామంలోని కొప్పోలు లింగయ్య ఇంటి నుండి భగవాన్ రెడ్డి ఇంటి వరకు, వీరమల్ల రాజయ్య ఇంటి నుండి గ్రామపంచాయతీ వరకు రోడ్డుకు ఇరువైపులా రోడ్డుపై అక్రమంగా నిర్మించి ఉన్న మెట్లను తొలగించాలని కోరారు .వినతిపత్రం అందజేసిన వారిలో కట్ట దశరథ, గంగ దేవి గాలయ్య, గాదపాక సుధాకర్ , వీరమల్ల యాదయ్య గంగన్న, శ్రీశైలం, వనం శేఖర్, ఆడపు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ
- నవజాత శిశువును పరీక్షిస్తున్న డా.నగేష్ నాయక్



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లిలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అర్వపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ అన్నారు. గురువారం అర్వపల్లి మండలకేంద్రంలోని పీహెచ్ సీలో గర్భిణికి సాధారణ ప్రసవం చేశారు. అనంతరం పాపను పరీక్షించారు. గర్భిణీలు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి ధనాన్ని, ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి శస్త్ర చికిత్సలు చేయించుకోవద్దని సూచించారు. జనవరి నుండి ఏడు సాధారణ ప్రసవాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ బోడ సునిత, సూపర్వైజర్ లలిత, ఎంపీహెచ్ఏ సైదమ్మ, ఆశా పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

- డీఎస్పీ కె. పార్థసారథి

నవతెలంగాణ-నూతనకల్

మండలంలో ఎలాంటి అల్లర్లను సృష్టించి, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ కే పార్థసారథి ప్రజలను హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని మిర్యాల గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ ఈనెల 6న జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలలో ప్రజలు సంతోషంగా పాల్గొనాలని ప్రజలు చట్టాన్ని ఎవరి చేతికి తీసుకోవద్దని చట్టం తన పని తాను చేస్తుందన్నారు. వ్యక్తిగతంగా ఎవరికైనా ఇబ్బందులు కలిగిన ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్య పరిష్కారం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్సై వీరన్న, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను ఐక్యతతో నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఐక్యతతో సమన్వయం చేసుకుంటూ ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రియల్ 5న బాబు జగ్జీవన్ రాం జయంతి, ఏప్రియల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి నిర్వహించడం జరుగుతుందని ఆ మహనీయులు అన్ని వర్గాలకి చెందిన వారని, వారు చేసిన కృషి వలన మనం పొందుతున్న



ఫలాలు, హక్కులు మనం, మన తర్వాతి తరాలు తెలుసుకోవాలని తెలిపారు.తదుపరి పలు కుల సంఘ నాయకుల నుండి ఉత్సవ ఏర్పాట్లపై పలు సూచనలు సలహాలు చెప్పాలని అడగగా జయంతి ఉత్సహాలకి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉత్సాహ కమిటీలు ఏర్పాటు చేసి విగ్రహాలకి రంగులు వేయాలని,సూర్యాపేట పట్టణంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా జయంతి, వర్ధంతి ఉత్సహాలను జరపించాలని ,అలాగే జయంతి రోజు విద్యార్థులకి వ్యాచ రచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాలని, జయంతి వర్ధంతి రోజులలో సూర్యాపేట పట్టణంలో నిర్వహించే వేడుకలకి పెద్ద వేదిక ఏర్పాటు చేసి ఎవరెవరు పూల మాల వేసి నివాళులు అర్పించాలో ముందుగానే తెలియపర్చాలని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా మీ సూచనలు, సలహాలు అన్ని స్వీకరించి గతంకంటే ఘనంగా జయంతి ఉత్సాహలు జరుపుకుందామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరావు,డి టి డి ఓ శంకర్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు టి యస్ జి ఓ కార్యదర్శి శ్యామ్,వివిధ కుల సంఘం పెద్దలు శ్రీ రాములు, దశరధ, రాములు, జీడి బిక్షం,కోట గోపి, నవీన్, వీరస్వామి,రాజారావు, వినయ్, నాగయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలకు లోబడి నడుచుకోవాలి

- ఎస్పీ నరసింహ



నవతెలంగాణ-మునగాల

ప్రతి ఒక్కరూ చట్టాలకులోబడి నడుచుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం రాత్రి కలకోవ గ్రామంలో పోలీసు ప్రజాభరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశం సంతోషం కోసం నేరాలకు పాల్పడి జీవితం జైలుపాలు చేసుకోవద్దని హితవు చెప్పారు. నేను రైతు కూలి కుటుంబం నుండి వచ్చాను. గ్రామీణ జీవితం వారి ఆప్యాయతల గురించి పూర్తిగా తెలిసిన వ్యక్తినని చె అన్నారు. గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. గొడవలు ఘర్షణలకు దూరంగా వుండాలన్నారు. పోలీసులు ప్రజల యొక్క భద్రత రక్షణ కోసం అనుక్షణం పని చేస్తున్నారని చెప్పారు. పోలీసుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి పేరు తేవడానికి ప్రతి ఒక్కరూ మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. ప్రతిగ్రామం యొక్క చరిత్ర పోలీసు రికార్డ్‌ల్లో నమోదు చేయబడి ఉంటుందని తెలిపారు. గ్రామంలో జరిగే చెడు సంఘటనలు పోలీస్ స్టేషన్‌లో నమోదై వుంటే గ్రామం సమస్య త్మాక గ్రామంగా ఉంటుందని గుర్తుచేశారు. దీని వలన గ్రామం అభి వృద్ధిలో వెనుక పడుతుందని తెలిపారు. క్షణికావేశం లేదా విభేదాలతోనూ నేరాలకు పాల్పడితే నష్టపోవల్సి వస్తుందన్నారు. దాడులు ఇతరులను ఇబ్బందులకు గురిచేసినా మహిళల పై దాడులకు పాల్పడిన కేసుల పాలై జైలుకు వె ళ్ళే పరిస్థితి వస్తుందని తెలిపారు. సైబర్ మోసాలపై అవగాహన కలి గి ఉండాలన్నారు. కొత్తవారు ఎవరైనా వ్యక్తిగత వివరాలు అడిగితే తెలపవద్దన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో వేగంగా వాహనాలు నడపరాదని చెప్పారు. మహిళల ను, పెద్దలను గౌరవించాలన్నారు. గ్రామ రక్షణ నేత్రాలుగా సిసి కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలను బాగా చది వించాలని కష్టపడి చదివి ఉన్న త స్థాయికి ఎదగాలని కోరారు. గంజాయి లాంటి మత్తు పదార్థా లకు దూరంగా ఉండాల వ్యసనా ల వల్ల భవిష్యత్తు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అలవాటుగా సమస్యలు సృష్టిస్తే నిరంతరం నిఘా ఉంచుతూ బైండోవర్ సీట్స్ నమోదు చేయడం చేస్తామన్నారు అనంతరం గ్రామంలో ఉద్యోగ విర మణ పొందిన ఉపాధ్యాయులు లక్ష్మయ్య, గురవయ్యలను గ్రూప్ 2 నందు మంచి ర్యాంక్ సాధించి న లక్ష్మణ్ అనే యువకున్ని ఎస్పీ సన్మానించారు. గ్రామస్తులు కూడా ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి,ఎస్ఐ బి.ప్ర వీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకం

- సోషల్ మీడియా ప్రచార వేదికగా ప్రతి ఒక్కరు పనిచేయాలి
- సూర్యాపేట,తుంగతుర్తి తమకు రెండు కండ్లు
- ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌లో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేనారెడ్డి, యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పాలకూర్ల రవికాంత్‌గౌడ్‌లు అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నేతృత్వంలో నిర్వహించిన మొదటి జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని కోరారు. యువత నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువత బలోపేతం కావాలన్నారు. యువజన నాయకులు తాము ఉన్న గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలని పేర్కొన్నారు. యువతే ఈ దేశ భవిష్యత్తు అని అందుకే వీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు.గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతర చైతన్యం అవసరం అన్నారు. ప్రజల మధ్య పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, పేద ప్రజలకు మద్దతుగా నిలవాలన్నారు. యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు ప్రచారం చెయ్యాలన్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భావిస్తోందని తెలిపారు. పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో అధిష్టానం పార్టీకి గత వైభవం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తోందని పేర్కొన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి తమకు రెండు కండ్లు లాంటివని తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాలలో పార్టీని కాపాడుకునే బాధ్యత తమదే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు అసెంబ్లీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

నూతనంగా సూర్యాపేట డీఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా మండల పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన డీఎస్పీ కె పార్థసారధిని బుధవారం పిఎస్సిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, పాల్వాయి నాగరాజు, ఇరుగు కిరణ్ ,గోరుగంటి రామచంద్రావు ,గునగంటి వెంకన్న ,వెంకటమల్లు, కనకటి పళ్ళ వెంకన్న ,తదితరులు పాన్నారు.

వ్యవసాయ భూములకు రైతు భరోసా కల్పించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



నవతెలంగాణ-తుంగతుర్తి

వ్యవసాయానికి పనికి వచ్చే మొత్తం భూములకు రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను పార్టీ కార్యకర్తలతో పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారం కోసం అబద్ధాల వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాగ్దానాలు అమలు చేయడం లేదని అన్నారు. కాలువల ద్వారా నీరు విడుదల చేయకపోవడం వల్ల పంట పొలాలు ఎండి రైతులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు మట్టపల్లి వెంకట్,దాసు గ్రామ నాయకులు రవి, శ్రావణ్, వెంకన్న, రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

కొమరయ్య జీవితం భావితరాలకు ఆదర్శం

నవతెలంగాణ-తుంగతుర్తి

భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.గురువారం వారి జయంతి సందర్భంగా కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు.ఈ మేరకు మారుమూల ప్రాంతంలో కురుమ కుటుంబంలో జన్మించి నాడు జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.కొమురయ్య త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టపల్లి వెంకట్,గోపగాని రమేష్,గోపగాని వెంకన్న లాలు నాయక్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాల సంత వేలం రూ.12 లక్షలా 63 వేలు

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని మిర్యాల గ్రామం లో జరిగే (ఆదివారం) వారాంతపు సంత కు బుధవారం నిర్వహించిన వేలం పాట లో అదే గ్రామానికి చెందిన వేల్పుల లింగయ్య రూ.12 లక్షలా 63 వేలపాట పాడి సంతను దక్కించుకున్నట్లు ఎంపీడీవో ,గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని సునీత తెలిపారు . ఈ లబ్ధిదారునికి సంవత్సరకాలం పాటు సంత కౌలు ఉంటుందని తెలిపారు .ప్రభుత్వం విధించిన నియమనిబంధనలకు లోబడి సంతా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఇన్చార్జి సీఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శులు అనిల్, తాళ్లపల్లి వెంకన్న ,గంగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

కరాటే శిక్షణ... బాలికలకు ఆత్మ రక్షణ

నవతెలంగాణ-తిరుమలగిరి



కరాటే శిక్షణ బాలికలకు ఆత్మరక్షణ అని మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య అన్నారు. గురువారం ఉదయం అనంతారం మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినిలకు అందిస్తున్న కరాటే శిక్షణను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలలపాటు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నారన్నారు. సమాజంలో ప్రతిరోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటకు పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని, దీనికి ప్రభుత్వం నిపుణులైన శిక్షకులతో కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. కావున విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, మరియు ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్స్ గిలకత్తుల రాము గౌడు తో పాటు ఇతర మాస్టర్స్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

అరెస్టులకు భయపడం

నవతెలంగాణ-కోదాడటౌన్

నడిగూడెం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజాస్వామ్యంలో నిర్బంధాలు అక్రమ అరెస్టుల అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను కాపాడుకునే వరకు సీపీఐ(ఎం) ఉద్యమాలు ఆగవని, భూములు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్టులు మంచిది కాదని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు.

ఫర్టిలైజర్ షాపు ముందు కౌలురైతు ఆత్మహత్యా యత్నం !

- నకిలీ విత్తనాలు అమ్మారంటూ ఆరోపణ
- 12 ఎకరాల్లో వరి ఎదగలేదని ఆందోళన



నవతెలంగాణ-మునగాల

నకిలీ విత్తనాలు అమ్మడంతో తీవ్రంగా నష్టపోయానని ఓ కౌలు రైతు ఫర్టిలైజర్ షాపుముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం మండలం కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత కౌలు రైతు కొండమీద శివ కుమార్ భార్య రాజేశ్వరీ తెలిపిన వివరాల ప్రకారం.. తాడువాయి గ్రామానికి చెందిన శివకుమార్ తన కున్న మూడెకరాలకు తోడు మరో 15 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఈ యాసంగిలో వ్యవసాయ అవసరాల కోసం మండల కేంద్రంలోని ఒక పర్టిలైజర్-పెస్టిసైడ్ షాపులో 12ఎకరాలకు చిట్టి పొట్టి విత్తనాలను కొనుగోలు చేశాడు. నారు పోసి నాటు వేసిన అనంతరం పైరులోఎదుగుదల లోపించింది. నాసిరకం విత్తనాలతో సాగు చేసిన పొలాన్ని షాపు యజమానికి మండల వ్యవసాయ అధికారులకు ప్రత్యేకంగా చూపించారు. అవి నాసిరకం విత్తనాలే అని వారు గుర్తించినట్లు ఆమె తెలిపారు. దిగుబడి తగ్గితే నష్ట పరిహారం ఇస్తామని విత్తన కంపెనీ వారు షాపు యజమాని ఒప్పుకున్నారని ఆమె తెలిపారు. రైతు షాపుయజమానిని నమ్మి అతని వద్దనే ఎరువులు పురుగు మందులను కూడా కోనుగోలు చేశాడు. తీరా పంటను కోస్తే ఎకరానికి 18 బస్తాల దిగుబడే వచ్చింది. దీంతో కనీస పెట్టుబడులు రాక పోగా షాపు యజమాని వద్ద రెండు లక్షల బాకీ అయింది. వరి కల్లం అయిపోవటంతో తన అప్పు తీర్చాలని కౌలు రైతును యజమాని వత్తిడి చేశాడు. అప్పుల పాలైయ్యాను రూ.2 లక్షలు ఇవ్వలేనని రూ.1లక్ష ఇస్తానని ఒప్పుకున్నాడు. అవి కూడా రాబోయో వానాకాలం వరకు ఇస్తానని కౌలు రైతు తెలిపాడు. అది ఒప్పుకోక తన బైక్‌లో వున్న చెక్‌బుక్‌ను తమకు తెలియకుండా తీసుకొని బ్యాంకులో వున్న రూ.90వేలు తనకు తెలికుండానే డ్రా చేసుకున్నాడని ఆమె తెలిపారు. ఇదేమని ప్రశ్నిస్తే నీవు ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోపో అని బెదిరించారని ఆమె చెప్పారు. దీంతో తన భర్త మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ప్రాణాపాయ స్థితిలో వున్నట్లు ఆమె తెలిపారు. బాధ్యులైన షాపు యజమానిపై చర్య తీసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు అన్యాయం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ



నవతెలంగాణ-సూర్యాపేట

హెచ్ సి యు భూముల పరిరక్షణకై విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్ నేపథ్యంలో విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చలో సెక్రటేరియట్ కు వెళుతుండగా తనతో పాటు పిఎస్‌యూ(ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్ లను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారని విమర్శించారు.మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలపై నిర్బంధం మోపుతూ అన్ని విద్యార్థి సంఘాల నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టులు చేసి నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఈ అరెస్టులు, నిర్బంధాలు ముమ్మాటికీ ప్రజా వ్యతిరేకమైనవని తెలిపారు.కాంగ్రెస్ పాలకులు మొదట ప్రజాపాలన అని చెప్పి నేడు ప్రజలను అణచివేస్తున్నారని విమర్శించారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని పేర్కొన్నారు. ఇప్పటికైనా హెచ్ సి యు భూముల ఆక్రమణ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మోతే : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 భూమిని కార్పొరేట్లకు అప్పగించొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో సొంత ప్రయోజనాలకు నెరవేర్చుకొనుటకు చూస్తున్నారని ఆరోపించారు .యూనివర్సిటీకి చెందిన భూమిని రక్షించుకోవాలని ప్రయత్నంలో విద్యార్థులు ప్రతిఘటిస్తుంటే ప్రభుత్వం పోలీసులు చేత లాటి చార్జీ చేయించడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాగరాజు శ్రవణ్ గణేష్ మధు పాల్గొన్నారు.

నల్లగొండ డెస్క్ : హెచ్‌సీయు భూములను అక్రమంగా ఆక్రమించి వేలం ద్వారా అమ్ముటకు చూస్తాన్న ప్రభుత్వ చర్యలు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి వెళ్లకుండా పోలీసులు మందస్తు అరెస్టు చెయ్యడం హేయమైన చర్య అని సీపీఐ(ఎం)అర్వపల్లి మండల కార్యదర్శి పోలోజు సైదులు అన్నారు. గురువారం మద్దిరాల మండలకేంద్రంలో ఆయన్ను అరెస్టు చేశారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ ముందు విలేకర్లతో ఆయన మాట్లాడారు.అరెస్టు అయిన వారిలో డీకొండ ఉపేందర్, పాతూరి మల్లారెడ్డి ఉన్నారు.

డీఎస్పీగా పార్థసారథి

- డీఎస్పీని కలిసిన టౌన్ సీఐ, ఎస్ఐలు



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నూతన డీఎస్పీగా పార్థసారథిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు బుధవారం రాత్రి స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనకల్ మండలం మిర్యాలలో కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ్య హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో సూర్యాపేట డీఎస్పీ జి.రవి ని ఇటీవల డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ప్రస్తుతం పార్థసారథి వరంగల్ స్పెషల్ బ్రాంచ్లో ఏసీపీగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ పార్థసారథిని గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో సూర్యాపేట సీఐ వీర రాఘవులు, ఎస్సైలు ఏడుకొండలు, సాయిరాం, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుని సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా ప్రజలు తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీలం శ్రీను



నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండల కేంద్రంలో ఎంపీడీవో లావణ్యకు పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కాలం అవుతున్నా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని వారన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 34 రోజులు సమ్మె చేసిన అప్పుడు గ్రామపంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మీ సమస్యలు 15 రోజుల్లో పరిష్కరిస్తానని సమ్మె నిర్మించాలని చెప్పడంతో ఆనాడు ఆ ప్రభుత్వాన్ని నమ్మి సమ్మెను నిర్మింపచేయడం జరిగింది. అప్పుడు ప్రతిపక్షంగా ఉన్నటువంటి కాంగ్రెస్ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్స్ న్యాయమైన కోరికలేని ఆనాడు అసెంబ్లీలో అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారని చెప్పి నేటికి 15 నెలలైన వారి సమస్యల మీద మాట్లాడకపోవడం చాలా బాదాకరం అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ సిబ్బంది 5,6 నెలలు అయిన వారికి జీతాలు రావటం లేదని వారు పనిచేస్తూ పస్తుటు ఉంటున్నారని తెలిపారు. జీవో నెంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరీలు అన్నిటిని యథావిధిగా కొనసాగించాలి. విధి నిర్వహణలో ప్రమాదం జరిగిన మరణించిన సిబ్బంది కుటుంబానికి పది లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సహజంగా సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి. 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా అవసరమైన ప్రాతిపదికన ప్రస్తుతం పని చేస్తున్న వారందరికి వేతనాలు చెల్లించాలి. గ్రామపంచాయతీ సిబ్బందికి పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమా గ్రాడ్యూటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి. వస్సు మీరిందని సాకుతో కార్మికులకు మార్చితే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. గ్రామపంచాయతీ కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అసానిమియా, గ్రామపంచాయతీ కార్మికులు వెంకటరెడ్డి, నాగరాజు, చలికంటి శ్రీను, కష్టాల నాగరాజు, షేక్ గౌస్, తురక నాగేశ్వరరావు, భూపాల్, పుల్లయ్య పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలి

- జిల్లా మేనేజర్ హరీశ్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశలోనే యాజమాన్య పద్ధతులను పాటించినట్లు అయితే మంచి దిగుబడి సాధించ వచ్చు అని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే.హరీష్ అన్నారు. గురువారం మద్దిరాల మండలం లోని కుంట్లపల్లి గ్రామంలో పెండ్లి దామోదర్‌రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలో తుంగతుర్తి డివిజన్ లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్న రైతుల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే దీర్ఘ కాలం పాటు మంచి దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఉద్యాన శాఖ ఆయిల్ పామ్ సాగు కూ ప్రోత్సాహం అందిస్తున్నామని రైతులు రాయుతిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సంబంధిత కంపెనీ వారే నేరుగా పండిన పంటను కొనుగోలు చేస్తామని రైతు లకు మార్కెట్ ఇబ్బందులు ఉండవని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ వి శశికుమార్ తుంగతుర్తి డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్ , క్షేత్ర సహాయకులు జి భద్రాచలం, రంగు ముత్యంరాజు, సుధాకర్‌రెడ్డి కరుణాకర్, నాగరాజు, రమేష్, రైతులు దామోదర్ రెడ్డి, మల్లయ్య, అమృత మల్లు, నారాయణరెడ్డి, రేస్ నర్సయ్య, పాల్గొన్నారు.

విజేతలకు ఘన సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్

ఇటీవల కోదాడలో జరిగిన విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా జరిగిన టెన్నికాయిట్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన కోదాడ పట్టణ నివాసి సిరంగి నరసింహారావుని,పాటల పోటీలలో తృతీయ బహుమతి పొందిన నాగుబండి శ్రీనివాసరావు గారు ని నిన్న సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ కిట్టి పార్టీ అధ్యక్షురాలు ఓరుగంటి విజయలక్ష్మి పాండు . సమక్షంలో వీరిని ,బోకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ విజేతలు కోదాడ ఆర్యవైశ్యులకి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్ కిట్టి పార్టీ 39 సభ్యులు నాగు బండి పురుషోత్తం, దోగుపర్తి హైమావతి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

14 లోగా దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాజీవ్ యువవికాసం పథకానికి తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనలు, పార్శీలు) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత ఏప్రిల్ 14 లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ శాఖ అధికారి యాదయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'రాజీవ్ యువ వికాస పథకానికి' దరఖాస్తు చేసుకునే గడువు తేదీ 14-04-2025 వరకు పొడిగించబడినదని అర్హులైన మైనార్టీ అభ్యర్థులు పొడిగించ బడిన తేదీలోగా ఆన్లైన్ వెబ్సైట్ పోర్టల్ tgobmms.cgg.gov.in ద్వారా/ లేదా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో దరఖాస్తులు చేసుకొని వారి దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలు ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసము పథకానికి సంబంధించిన ఏదైనా సందేహాలు ఉన్నచో జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన హెల్ప్ డెస్క్ 08685-293446 నెంబర్ కు కార్యాలయంల వేళలలో సంప్రదించాలని కోరారు.

సోనియా, రాహుల్‌ని కలిసిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీసీల రిజర్వేషన్ల బిల్లు విజయవంతంగా ప్రవేశపెట్టడంలో సహకరించిన, ఏఐసిసి అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను, గురువారం పార్లమెంట్ హాలులో తెలంగాణ బిసి నాయకులు, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ ల తో కలిసి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాసులు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులతో కలిసి అగ్రనేతలతో భేటీ అయ్యారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి


భువనగిరి కలెక్టరేట్

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- జిల్లాలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

దొడ్డి కొమరయ్య జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జీవితం మొత్తం కూడా ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, వారు అతి పేద కుటుంబం నుండి రైతాంగ సాయుధ పోరాటానికి నైజాం ప్రభుత్వంలో ముందుండి పోరాడారని, వారి పోరాటాన్ని నేటి తరానికి తెలియజేసి వారి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుంటే ఎంత అపజయాన్ని అయిన సాధించ వచ్చని, భవిష్యత్తులో బావి తరాల పౌరులుగా నిలుస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో నైజాం ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటంలో నిలిచారన్నారు. స్వాతంత్రం రావడానికి వారు ఎన్నో పోరాటాలు చేసి వారు బాధ్యత వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, స్టేట్ టిజేఏసీ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి , కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని తాజ్పూర్ గ్రామంలో దొడ్డి కోమరయ్య జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కోమరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, ర్యాకలనరసింహ, బిట్కూరి మహేష్, గుల్లని రాజు, ఎస్.కె హేమత్, ఎస్ కే యాకూబ్, బిట్కూరి రాముడి భాస్కర్, బిట్కూరి బిక్షపతి, గుల్లని అశోక్, గుల్లని సంజయ్, గుల్లని మల్లేష్, సోమన మహేష్, కోట శ్రీనివాస్ గుండ్లపల్లి సుగుణాకర్ బిట్కూరి లోకేష్ చరణ్ ఎస్ కే అమీర్ ఎడ్ల వెంకటేష్ ఎస్.కె మహబూబ్‌లు పాల్గొన్నారు.


చౌటుప్పల్..

చౌటుప్పల్: తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నర్సింహా డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కురుమ సంక్షేమ సంఘం చౌటుప్పల్ డివిజన్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు, నాయకులు కంకల కృష్ణ, కొండె శ్రీశైలం, కడగంచి చలమందరాజు, వల్లూరి భోగయ్య, బచ్చ మల్లేశం, నారి బాలరాజు, అచ్చిని కృష్ణ, కంకల శేఖర్, కొండె నర్సింహా, బాలం బాలకృష్ణ, వెంకటేష్, నర్సింహా పాల్గొన్నారు.

రామన్నపేట: దొడ్డి కొమురయ్య జయంతిని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో కొమురయ్య చిత్రపటానికి తహసిల్దార్ లాల్ బహదూర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య గురువారం పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించి మాట్లాడారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మిర్యాల మల్లేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దకుర్మ మోటే లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి గొరిగే నరసింహ, గొరిగే బీరప్ప, నాయకులు మోటే రమేష్, మోటే మధు, జమ్మి నరేష్, గొరిగే అంజయ్య, మోటే శ్రీను, గొరిగే బక్కులు, మోటే మహేష్, మోటే రాజు, వల్లూరి ఐలయ్య, ఎర్ర లక్ష్మణ్, బండ నరేష్, మోటే సైదులు, జమ్మి రాములు, మోటే గణేష్, బండ మత్స్యగిరి, గొరిగే వీరేష్ నాయకులు బుడ్డ లింగస్వామి, బుడ్డ నర్సింహా పాల్గొన్నారు.

రాజపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘ అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మండల కురుమ సంఘం నేతలు రేగు సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్, ఎమ్మ శ్రీను, రేగు శ్రీశైలం, కాకల్ల ఉపేందర్, కాకల్ల నవీన్, కోరే వెంకటేష్, వస్పరి సిద్దులు, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేష్, సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దొడ్డి కొమురయ్య జయంతిని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్, సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ పంజాల నరసయ్య, కురుమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మజ్జిగ రాంబాబులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి సూపరింటెండెంట్ లోకేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు ఐలయ్య, యాసీన్, లలిత, మహేశ్వరి, మాధవినాయకులు కోరే బిక్షపతి, జట్ట యాదగిరి, కోరె బిరయ్య కోరె కనకయ్య మజ్జిగ నరసయ్య పాల్గొన్నారు.

నీరా ప్రాజెక్టు ప్రారంభించాలని నిరాహార దీక్ష

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య




నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య అన్నారు. తెలంగాణ కలుగీత కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ సమావేశం గురువారం భువనగిరి సుందరయ్య భవన్‌లో రంగా కొండల్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాటి నీరా ఉత్పత్తుల పరిశ్రమ కోసం పోరాడి అప్పటి కాంగ్రెస్ హయాంలో నందనంలో నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమని సాధించుకోవడం జరిగిందని తెలిపారు. కానీ ఏ ప్రభుత్వం వచ్చినా గీతా కార్మికులకు సరియైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో నందనం నీరా ప్రాజెక్టుని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఎనిమిది కోట్ల రూపాయలు కేటాయించి భవన నిర్మాణం చేపట్టిన మూడేళ్లుగా భవనం పూర్తయి సిద్ధంగా ఉన్నప్పటికిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన నీరా ప్రాజెక్టుని ప్రారంభించకపోవడం గీత కార్మికుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని కృష్ణయ్య అన్నారు. ఏప్రిల్ 10న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నందనం నీరా ప్రాజెక్టుని వెంటనే ప్రారంభించి జిల్లాలోని గీతా కార్మికులకు పని కల్పించాలని కోరుతూ వందలాది మంది గీత కార్మికులతో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని సొసైటీల అధ్యక్షులు గీతా కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పెండింగ్ ఎక్స్‌గ్రేసియాలు నూతన పెన్షన్లని వెంటనే అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి అశోక్ మండల సహాయ కార్యదర్శి కొండ అశోక్, మండల ఉపాధ్యక్షులు గడ్డమీది సోములు మండలంలోని కల్లు గీతసొసైటీల అధ్యక్షులు గోద సాయిలు న్యాలపట్ల రాజు, అంతరి దానయ్య మచ్చ భాస్కర్, న్యాలపట్ల బిక్షపతి, కమ్మగాని అంజయ్య ,బోయిని నరసింహ, సుర్వి కృష్ణ, వద్ది బాలరాజు, మెరుగు స్వామి, దంతూరి వెంకటేష్, మచ్చ శ్రీనివాస్, బోయిని అంజయ్యలు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు పేదలకు సన్న బియ్యం పథకాన్ని అమలు చేశారని చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం తూప్రాన్ పేటలో కమ్యూనిటీ హల్ దగ్గర ప్రియతమ నేత గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైనటువంటి పథకాన్ని పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ అధికారి ముత్యాల నాగరాజు తూప్రాన్ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ తూప్రాన్ పేట్ రేషన్ డీలర్ చెంచల చంద్రకళ విష్ణు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు విలేజ్ సెక్రటరీ విజయ్ కుమార్,చెంచల పెద్ద యాదయ్య,వర్కూరి యాదయ్య చీమ్ముల వెంకట్ రెడ్డి, గంధం ఆంజనేయులు,పరిదం శేఖర్,మంటిపల్లి రాజు,పరిదం సురేష్, చెంచల మల్లేష్,చెంచల నాగేశ్వరావు, ముదంగుల యాదయ్య,బాతరాజు నర్సింహా,గంధం శంకర్, చెంచల జంగయ్య ,కంకణాల సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే సన్న బియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

పేదప్రజల సంక్షేమం కోసమే సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక రామాలయం వద్ద లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో విద్యుత్ ఆర్టీసీ బస్సు ఉచిత గ్యాస్ రైతు రుణమాఫీ కార్యక్రమాలన్నీ అంచలంచలుగా నెరవేరుస్తామని తెలిపారు. అంతకుముందు పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో వసతులను పరిశీలించారు అదే పాఠశాలలో జిమ్ము ఉపయోగాలను తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ నాయకులు ఉపేందర్ బోస్ చెరుకు శివయ్య సాయిని యాదగిరి ఐటీపాముల రవీంద్ర కాంగ్రెస్ పట్టణ కంకల కిష్టయ్య కాసుల వెంకన్న కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట



ఈనెల 4న మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు 77 మంది లబ్ధిదారులకు మంజూరైన 77 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లబ్దిదారులు సకాలంలో హాజరుకావాలని ఆయన సందర్భంగా సూచించారు.

సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోనీ బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి, జమ్మాపూర్, వాడాయి గూడెం పలు గ్రామాలలో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మచ్చ నరసింహ, భువనగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్ ,చిన్నబత్తిని లుదయ భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిన్నబత్తిని స్వరూప రాణి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, మెరుగు స్వామి ,భోగిని నగేష్ ,శెట్టి సుమన్ ,పాము శెట్టి సుధాకర్, మోత్కుపల్లి మధు, చిక్కుల పాండు, అన్నంపట్ల బాలస్వామి, మచ్చ నవీన్, కొండ అబ్బయ్య, రాగుల రాజు, జక్కుల స్వామి, భానూరి ఆంజనేయులు, రెడ్డబోయిన స్వామి, ఆనందు, నీల పోసెట్టి శెట్టి యాదగిరి, చుక్కల సత్యనారాయణ, ఆంటోనీ లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో తెలిపేద కుటుంబానికి చెందిన షేక్ బాషా అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి సందీప్, పండుగ కిరణ్,బొమ్మరపు బాలరాజు, సోమని బాలయ్య, నరసింహ, మహేష్,రాజు, హైమంత్, యాకుబ్, రాము, భాస్కర్, భిక్షపతి, అశోక్, సంజయ్, ఓంకార్,మహేష్,శ్రీనివాస్, సుగుణకర్, లోకేష్, చరణ్, అమీర్, వెంకటేష్, మహబూబ్ లు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో రైతుల ఆవేదన

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండలంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులుతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులుఆవేదనగురవుతున్నారు. సకాలంలో వర్షాలు కురవక, భూగర్భ జలాలు అడుగంటడంతో పెట్టిన వరి పంటలు సగానికి పైగా పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు మిగిలిన వరి పంటలను చేతికివచ్చేసమయానికిఅకాలవర్షాలుకొరవడంతో వరిపంటలు పూర్తిగా దెబ్బతింటాయని పెద్ద ఎత్తున నష్టపోతామని, అప్పులు తెచ్చి పంటలు సాగు చేసి రైతులకు పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో పూర్తిగా నష్టపోతున్నామని అప్పుడు ఎలా తీర్చాలని అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడిని సంగర్భంగా ముందస్తు అరెస్టు లు ఖండించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధరావత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు.గురువారం విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్ ముట్టడినీ సందర్భంగా తెల్లవారుజామున 6 గంటలకు బొమ్మలరామారం మండల కార్యదర్శి జగన్ నాయక్ ను అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని చూస్తున్నారని అన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదలకు అండగా నిలుస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ గురువారం మున్సిపల్ పట్టణ కేంద్రంలో వినోబాభావే మందిరం వద్ద ప్రారంభం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. పోచంపల్లిలో 13వేల కుటుంబాలలబ్ధిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు యువతకు రాజీవ యువ వికాసం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని అన్నారు అన్ని వర్గాలకు మేలు చేసే కార్యక్రమం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని కానీ దానిని తినకుండా కిలో రూ 8 నుండి.10కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారు అన్నారు, అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని నిర్ణయించిందని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు, అయిన కాంగ్రెస్ ప్రభుత్వం సియం రేవంత్ రెడ్డి అన్ని పథకాలను సమర్థవంతంగాఅందజేస్తున్నారని అన్నారు 42 సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ 16 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వల్ల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశం సామ మధుసూదన్ రెడ్డి సీఏపీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి మరి నరసింహారెడ్డి ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు ఆర్ ఐ వెంకట్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఒకవైపు ప్రజాధనం వృథా. మరోవైపు తీవ్ర నిర్లక్ష్యం

- ఏండ్ల తరబడి మురికి కాల్వలో పేరుకపోతున్న పూడిక

నవతెలంగాణ-రామన్నపేట



అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఎప్పటికప్పుడు మురికి కాల్వల్లో పూడిక తీయకపోవడంతో మోరీలు ఆనవాళ్లు కోల్పోయి ధ్వంసం అవుతూ లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుందని సీపీఐ(ఎం)మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో, వంజరివాడలో పూడిక చేరుకొని శిథిలమవుతున్న మురికి కాలువలను సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కాలనీ నుండి వెంకటరామయ్య చిన్న చెరువు అలుగు వరకు పది లక్షల రూపాయల వ్యయంతో గ్రామ జ్యోతి కార్యక్రమంలో భాగంగా 500 మీటర్ల పొడవు నిర్మించిన మోరీలో పూడిక తీయకపోవడం మూలంగా మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచి ఉంటూ దోమలకు, దుర్వాసనకు నిలయంగా మారిందని వారు విమర్శించారు. నిర్నెముల రోడ్డులోని మొగులయ్య ఇంటి నుండి మామిళ్ళపల్లి శంకరయ్య పొలం వరకు పది సంవత్సరాల క్రితం ఐదు లక్షల రూపాయల ఎంపీటీసీ నిధులతో 200 మీటర్ల పొడవు నిర్మించిన మురికి కాలువలో పూడిక తీయకపోవడం మూలంగా పూర్తిగా ధ్వంసమైపోయి ప్రజాధనం వృధా అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డరివాడలోని మోకాల సోమయ్య ఇంటిదగ్గర మెయిన్ రోడ్డు పై మోరి మరమతుల కోసం గుంత తవ్వి మూడు సంవత్సరాలు అవుతున్న నేటి వరకు పూర్చకపోవడం మూలంగా ప్రయాణికులు బాటసారిలు ఇబ్బందులు గురుగుతున్నారని వారన్నారు. అధికారులు స్పందించి మురికి కాలువల్లో కూటిక తీయాలని మురికి కాలువ మరమ్మతుల కోసం తవ్విన గుంతను వెంటనే పూడ్చాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆముదా ఆంజనేయులు, యాట విష్ణు, పల్లె లింగస్వామి, రాకేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

బేగంపేటలో పిడుగుపాటుకు ఆవు మృతి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన రైతు గడ్డమీది ఉప్పలయ్యకు సంబంధించిన పాడి ఆవు గురువారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. సుమారు 80,000 రూపాయల విలువైన ఆవు మృతి చెందడంతో రైతుకుటుంబం రోదిస్తున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



నవతెలంగాణ-రాజాపేట

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మలోతు చౌహాన్ నాయక్‌లు అన్నారు. గురువారం పుట్టగూడెం తండాలో రేషన్‌షాప్‌లో ఉచిత సన్న బియ్యం షాప్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు హర్షించదగ్గ విషయమని ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విటల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, చందు నాయక్, సీతారాం నాయక్, భంగి నాయక్,జిలేందర్ నాయక్, హరి నాయక్, నాగేష్, వెంకటి సంతోష్,తిత్రి,హట్టి, డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని రేణికుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేణికుంట పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, రేషన్ డీలర్ విజయ ,రేణికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొద్దుల నగేష్ కుమార్, కోరె వీరయ్య, నాగపూర్ భాస్కర్,బుడిగ నరసయ్య, పూసగొండ దశరథ,మధు, బాబు, కొక్కొండ సిద్దులు, బొద్దుల చిన్న బాల్నర్సయ్య, రావుల హరిబాబు, నక్క మల్లయ్య, రంగ రాములు, రేగొండ పాండురంగం, రాంగళ్ళ బాలరాజు, పుప్పాల కర్ణాకర్, కొంగరి శ్రీహరి, వెంకటేశం, బొడ్డు భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి శివారులోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు హాజరై, మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని వివిధ గ్రామాలను అభివృద్ధి పర్చడంలో చౌటుప్పల్లోని దివీస్ ల్యాబరేటరీ వారి సేవలు అభినందనీయం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోకారంలో దివీస్ వారి సౌజన్యంతో 16 లక్షల రూపాయల వ్యాయంతో ఏర్పాటు చేసిన భవనం, వాటర్ ఫిల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గోకారం తోపాటు ఈ ప్రాంత గ్రామాలను అభివృద్ధి పర్చడంలో కీలక పాత్ర వహిస్తున్నారని, గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించటానికి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు, గ్రామాలలో పాఠశాలల అభివృద్ధి, సిసి రోడ్ల నిర్మాణం చేయడంలో వారిని అభినందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నూతి రమేష్, మాజీ సర్పంచ్ గుండు దానయ్య, పాండు, నరేష్, దివీస్ ప్రతినిధి సాయి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా పెంట రమేష్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటకు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది పెంట రమేష్ యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి, దండబోయిన గణేష్ యాదవ్‌లు ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన పెంట రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి, నూతన అధ్యక్షులు సూదగాని శ్రీహరి, ఐరెని కృష్ణ, కోన్నె వేంకటేశం, దండబోయిన గణేష్ యాదవ్, బి.రేణుక, శారసి సంతోష, బొందుగుల నవిత, కె.కనకరాజు, గొట్టిపాముల సాయికృష్ణ, ఎర్రగుంట కిరణ్, డప్పు వీరాస్వామిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

మున్సిపల్ పన్ను వసూలాళ్లలో .. జిల్లాలో నేరేడుచర్లకు ప్రథమ స్థానం



- అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

2024-2025 సంవత్సరానికి సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల మున్సిపాలిటీ ఇంటి పన్నుల వసూళ్లలో 80.45శాతం సాధించి జిల్లాలో ప్రథమ స్థానం పొందడానికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డికి కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రశంసా పత్రాన్ని గురువారం హైదరాబాదులో అందజేశారు. జిల్లాలో ప్రథమ స్థానం పొందడానికి సహకరించిన మునిసిపల్ అధికారులకు, సిబ్బందికి పట్టణ ప్రజల కు కమిషనర్ అశోక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రశంసా పత్రం అనుకున్న అశోక్ రెడ్డిని పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు అభినందించారు.

వెదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల విరాళం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలకు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 వేల విరాళంలో అందించినట్లు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరే మెగా రెడ్డి, వెదిరే శ్రీనివాస్ రెడ్డి , శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ వెదిరే విజేందర్ రెడ్డి తెలిపారు. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆంజనేయ స్వామి గుడి వద్ద నిర్వహించే సీతారాముల కళ్యాణంకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం జలసౌధలో జరిగిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాగునీటి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూ స్వాధీనం పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంట సీజన్ ముగిసిన నేపథ్యంలో, అధికారులు ఈ విరామ సమయంలో భూస్వాధీనం ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూస్వాధీనం యుద్ధప్రాతిపదికన పూర్తవ్వాలి మరియు సంబంధిత ఏజెన్సీలకు భౌతిక హక్కు అప్పగించాలి. పంపు హౌస్ నిర్మాణం మరియు పైపులైన్లు వేసే పనులు సమాంతరంగా జరగాలని సూచించారు. హుజూర్నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 1650 కోట్లు జే బి సి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ 173 కోట్లు పెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు 33.80 కోట్లు నక్క, గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కి ఇరిగేషన్ స్కీమ్ 37,70. కోట్లతో పనులు నడుస్తున్నాయన్నారు. ప్రతి పనికి నిర్దిష్ట గడువును నిర్ణయించాలన్నారు. ఆలస్యం జరిగితే తీవ్ర చర్యలు తీసుకుంటాను. తరువాతి సమీక్షలో పురోగతి కనపడకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుంది," అని మంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు. 'ప్రజా ప్రయోజనమే మన ప్రయోజనం' అని స్పష్టం చేశారు.



ముక్త్యాల బ్రాంచ్ కాలువకు సంబంధించి భూస్వాధీనం పూర్తై, పైపులైన్లు వేయడం జరుగుతోందని అధికారులు తెలిపారు. జాన్ పహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై మంత్రి పైపులైన్లు వేయడం త్వరగా పూర్తి చేయాలని, హెడ్‌వర్క్సను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అధికారికంగా "జవాహర్ జాన్ పహాడ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌గా పిలవాలని సూచించారు. బెట్టేతండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నక్కగూడెం ఎల్‌ఐఎస్, రాజీవ్ గాంధీ ఎల్‌ఐఎస్, రెడ్లకుంట ఎల్‌ఐఎస్, ఉత్తమ్ పద్మావతి ఎల్‌ఐఎస్ రెడ్ల కుంట శాంతినగర్ బరాకత్ గూడ ఆర్ నైన్ పురోగతిని కూడా సమీక్షించారు. ప్రతి పనికి తాత్కాలిక గడువులు సూచించి, ప్రస్తుత స్థితి, సవాళ్లు, పూర్తి చేసే అంచనా తేదీలపై అధికారులను ప్రశ్నించారు.

ఇరిగేషన్ కాకుండా ఇతర మౌలిక సదుపాయాల పనులపై కూడా సమీక్ష జరిగింది. కోదాడలో 100 పడకల ఆసుపత్రి, హుజూర్‌నగర్‌లో ఐటీఐ బిల్డింగ్, టౌన్ హాల్, మినీ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణ పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష నిర్వహించారు.

కోదాడ మరియు హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నిర్మించాల్సిన వ్యవసాయ కళాశాల మరియు జవాహర్ నవోదయ విద్యాలయాల కోసం తగిన స్థలాలను గుర్తించాలన్నారు. వ్యవసాయ కళాశాల కోసం 100 ఎకరాలు, నవోదయ విద్యాలయం కోసం 25 ఎకరాలు అవసరమని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రతిష్ఠాత్మకమైనవిగా పేర్కొంటూ, ప్రభుత్వ భూమి, సాగునీటి శాఖ భూమి లేదా ఇతర అనుకూల భూములను వారం రోజుల్లో గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

ఇది విప్లవాత్మకమైన పథకమని పేర్కొంటూ, రాష్ట్ర జనాభాలో సుమారు 84 శాతం అయిన 3 కోట్ల మందికి భద్రతా ఆహారాన్ని అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. అన్ని అర్హులైన వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

తదుపరి పంట సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో, ఎక్కువ ప్రాంతాలకు నీటిని అందించగలగాలనే లక్ష్యంతో అత్యవసరంగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సమావేశంలో చెప్పండి రాష్ట్ర నేటిపారుదల రహదారులు భవనాలు పంచాయతీరాజ్ శాఖ అధికారులు అనిల్ కుమార్ ప్రశాంత్ జీవన్ పాటిల్ శివధర్మ తేజ రమేష్ బాబు కలెక్టర్ తేజస్ నందలాల్ సత్యనారాయణ బి వెంకటేశ్వరరావు రమేష్ పవన్ కుమార్ శ్రీనివాసరావు వెంకటయ్య విద్యుత్ శాఖ ఎస్ సి ఫ్రాంక్లిన్ డి ఈ వెంకట కష్ణయ్య ఉన్నారు.

సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

- హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని పార్టీ స్వాగతిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిందని పేర్కొన్నారు. స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

నిబంధనలు పాటించని ప్రయివేటు ఆస్పత్రులు మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు

ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మునుగోడు మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు, మెడికల్ షాపులు నడిపిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఏకే మాధురికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆర్ఎంపీ డాక్టర్స్ వాళ్ళ పరిమితిని మించి రోగులకు ఎంబిబిఎస్ డాక్టర్స్ రీతిలో చికిత్సలు అందిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో చికిత్సలు వికటించి రోగులు చనిపోయిన విషయాలను గుర్తు



చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యాసరాని వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, మండల కమిటీ సభ్యులు మలిగే శివ తదితరులు పాల్గొన్నారు.

మహిళా భక్తులతో తలంబ్రాల కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా భక్తులతో తలంబ్రాలు వడ్లు ఒలిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వడ్లు ఒలిచి తలంబ్రాలు తయారుచేశారు. ఈ సందర్భంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వెన్‌రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, వర్కాల వెన్నెల, కామిశెట్టి శ్రీదేవి, గుర్రం విమలమ్మ,



చింతల విజయలక్ష్మీ, బొడ్డు నిర్మల, వర్కాల మంజుల, పీసం నిర్మల, గర్దాసు లక్ష్మీ, సింగిరెడ్డి రజిత, డాక్టర్ మంచికంటి రాజేశ్వరి, వెంకటమ్మ, నీరజ, శమంత, అనూష, రమాదేవి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల జోలికి వస్తే ఉద్యమం తప్పదు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఉద్యమం తప్పదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మంద వంశీకృష్ణ అన్నారు. గురువారం చలో సచివాలయంకు వెళ్తున్న వంశీకృష్ణను రూరల్ పోలీసులు ఇంటి వద్ద అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూమి వేలాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఎన్నో జీవరాసులు, పక్షులు, చెట్లు ఆ భూమిలో ఉన్నాయని, అలాంటి భూమిని జేసీబీతో నేలమట్టం చేసి వేలంలో అమ్మేయాలని ప్రభుత్వం కుట్రలుపోస్తుందన్నారు. వెంటనే అట్టి ప్రయత్నాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

- హాజరైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని మేడారం గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అనంతరం దివ్య మంగళ రూపంలో దర్శనమిచ్చిన సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణశర్మ, జున్నాబట్ల కిషోర్‌శర్మల ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్ణయించిన సుముహూర్తానికే 9.32 నిమిషాలకు యంత్రస్థాపన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం భారీ క్రేన్ల సహాయంతో ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ,అరిబండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన



కార్యక్రమానికి హాజరైన భక్తులందరూ రాగి, ముత్యం ,పగడం, నవ ధాన్యాలు తదితర పూజా ద్రవ్యాలు ధ్వజస్తంభం నెలకొల్పిన స్థలంలో వేసి పూజలు నిర్వహించారు. అదాతల సహకారంతో సుమారు 8 వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు, సోమప్ప ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు భక్తులకు త్రాగు నీటిని అందించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్టా శ్రీనివాసరావు, కట్టా రామారావు, కట్టా కృష్ణారావు, అరిబండి చిన్న సీతయ్య, కట్టా సత్యనారాయణ, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, అరి బండి కిరణ్, దొంగరి వెంకటేశ్వర్లు, కట్ట ప్రసాద్, కట్ట మధు, నల్లమల రాకేష్, మామిడి నరసయ్య కటికొల శ్రీనివాస్, యరమాదగిరి, మామిడి వెంకటేశ్వర్లు, కట్ట పరమయ్య, కట్టా రాజీవ్, ఎర మాద సాగర్, కరణం సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన మండలంలోని అజ్జిలాపురం గ్రామానికి చెందిన నేనావత్ వెంకటేష్‌కు రూ. 60 వేలు, తమ్మడపల్లి గ్రామానికి చెందిన సేగోజు ఈశ్వరచారికి రూ.60 వేలు, ఖుదబాక్షపల్లి గ్రామానికి చెందిన ఎ.శ్రీరాములుకు రూ. 60 వేలు మొత్తం ఒక లక్ష 80 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్దిదారుల అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య,మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,గ్రామశాఖ అధ్యక్షులు, ఉరిపక్క జంగయ్య, మాజీ సర్పంచ్ దండేటికార్ అంజయ్య, కొట్టం రమేష్, ఎలిమినేటి సతీరెడ్డి, కొట్టం శ్రీనివాస్, రామిడి వెంకట్ రెడ్డి, ఉప్పునుతుల మల్లయ్య, చిన్నమల్లయ్య, బొచ్చు సత్తయ్య, మెగవత్ గోపాల్, సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కారక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి గ్రామానికి చెందిన యాపాల శంకర్ రెడ్డి శ్రీలతల కుమారుడు యపాల సాయి గణేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేశారు.. నార్కట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజు ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాసు రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జాల సైదులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లి వేడుకలో.. జూలూరి గౌరీ శంకర్

నవతెలంగాణ-చండూరు

ప్రసిద్ధ కవి రచయిత భూతం ముత్యాలు కుమారుని వివాహ వేడుకలకు హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ తెలంగాణ సాహితి అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, కవి మిత్రులు గాయకులు కళాకారులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన మహేష్

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ, మంత్రివర్యులు, దామోదర రాజనర్సింహను, ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజ మహేష్ మాదిగ సంగారెడ్డిలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో, బూడిద శ్రీను, బొందుగుల మాజీ ఎంపిటిసి కొమ్ము పాండు, ముక్క రవి ప్రకాష్, కొల్లూరి ప్రభాకర్, కొమ్ము ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


అక్రమ అరెస్టులు ఆపి చర్చలు జరపాలి

నవతెలంగాణ-మర్రిగూడ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూములను కాపాడటం కోసం రాష్ట్ర ఐక్య విద్యార్థి సంఘాలు,వామపక్షాలు చేస్తున్న పోరాటాలను అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని తక్షణమే అరెస్టులను ఆపి విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపి ఆ భూములు యూనివర్సిటీకి చెందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ఆయనను ముందస్తు అరెస్టు చేసిన సందర్భంగా మాట్లాడారు.అక్రమ అరెస్టులు ప్రభుత్వానికే నష్టమని అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.

అన్నెపర్తిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ వేసవి శిబిరం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ఆధ్వర్యంలో అన్నెపర్తి గ్రామంలో గత వారం రోజుల నుండి నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వేసవి శిబిరం గురువారం ముగిసింది. ఈ సమావేశానికి కోఆర్డినేటర్ మద్దిలేటి కళాశాల ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బొడ్డు వీరస్వామి, డా కె సత్తిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కళింగాచారి గ్రామ పెద్దలు బాజాల సత్తిరెడ్డి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూజలు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ప్రతి ఒక్కరూ వన మైసమ్మ అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం పొలేపల్లి రాంనగర్ వన మైసమ్మ ఆలయ ధ్వజ స్థంబ ప్రతిష్ట సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్య నాయక్, ఆలయ కమిటి చైర్మన్ సిద్దగోని కృష్ణగౌడ్, మునుకుంట్ల శేఖర్‌గౌడ్, ఐతగొని శేఖర్, బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్, ఈరటి శేఖర్, ముద్దం జోగయ్య, కేతావత్ జగన్ నాయక్, బాదేపల్లి నీరంజన్, చందర్ నాయక్, జైపాల్,సిమర్ల శ్రీను యాదవ్, మదార్, జంగయ్య,కిషన్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మైసమ్మ అమ్మవారి దీవెనలు ఆశీస్సులు అందరూ పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై నెలకొని శ్రీ వనం మైసమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. గురువారం కన్నుల పండువగా ధ్వజ స్తంభప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కర్మాంఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయ గుడి చైర్మెన్‌నల్ల రఘుమారెడ్డి పీసీసీ సభ్యులు జాల నరసింహారెడ్డి, జాల తిరుమల్ రెడ్డి వారి దంపతులు హాజరై అమ్మవారిని దర్శించుకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ఆంజనేయకుల నాగభూషణం, పిఎసిఎస్ చై లింగంపలి వెంకటయ్య ఎరుకల వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి జటావత్ గారి నాయక్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, గడ్డం పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్ దొంతం వెంకట నరసింహారెడ్డి, ముచ్చర్ల యాదగిరి, వాయిస్ ఎంపీపీ యాచారం యాదగిరిగౌడ్, ఆర్ ఎన్ ప్రసాద్, గుండ్లపల్లి నర్సిరెడ్డి,, దేవాలయ కమిటీ చైర్మన్ సిద్ధ గొని కృష్ణ గౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్యగౌడ్, దొంత గోని శేఖర్ గౌడ్ వీరితో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ ప్రజలు భక్తులు వేద పండితులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో బహుళ ప్రయోజనాలు

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామ సమగ్రసర్వే ద్వారా విద్యార్థులు ప్రజలకు సంబంధించి అనేక విషయాలను లోతుగా తెలుసుకోగలుగుతారని, ఆరోగ్యం, ఆర్థికం, విద్య వ్యవసాయం, ఉపాధి వనరులతో పాటు ప్రజల జీవనప్రమాణాలపై విద్యార్థులకు మంచి అవగాహన ఏర్పడుతుందని, బహుళ ప్రయోజ నదాయకమైన గ్రామ సర్వేలో వాలంటీర్లంతా ఆసక్తితో పాల్గొనాలని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ వాలంటీర్లు ఎన్.ఎస్. ఎస్ వారంరోజుల ప్రత్యేక శిబిరం 4వ రోజు విద్యార్థులు, అధ్యాపకుల మార్గదర్శకత్వంలో చేపట్టిన గ్రామ సమగ్ర సర్వే సన్నాహక సభకు అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు.కార్య క్రమానికి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.హరిత అనుసంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, శ్రీను, సతీష్,శివశంకర్, నర్సింహాచారి ,ఉపేందర్ పాల్గొన్నారు.

ఇది ప్రజాపాలన కాదు రాక్షస పాలన

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అరాచక పాలన నడుస్తోందని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నోముల శంకర్ యాదవ్ విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తూ వారిపై లాఠీ చార్జి చేస్తూ, సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కూడా ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత మద్దతుతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇపుడు అదే విద్యార్థులపై కేసులు పెడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం 1969లో వచ్చాక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వచ్చిందని సెంట్రల్ యూనివర్సిటీని కాపాడుకునేందుకు విద్యార్థులు రోడ్డు



ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ అంటేనే కేసులు,లాఠీఛార్జిలు అని ప్రజలకు మరోసారి గుర్తుచేశారన్నారు. మంత్రులు తమ అక్కసును వెళ్లగక్కి విద్యార్థులను అవమానించి పెయిడ్ బ్యాచ్ అని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే విద్యార్థులకు క్షమాపణ చెప్పి విద్యార్థులపై చేస్తున్న లాఠీ చార్జిని ఆపివేసి హెచ్ సీ యు భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఏప్రిల్ 04, 2025 | www.navatelangana.com

5న పోలీస్ వారి మెగా జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: చండూరు ఎస్ఐ వెంకన్న

నవతెలంగాణ-చండూరు

ఎస్పీ ఆదేశాల ప్రకారం నల్గొండ జిల్లాలో పోలీసు వారి జాబ్ మేళా ఈనెల 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నల్గొండ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నట్లు చండూరు మండల నిరుద్యోగులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వెంకన్న గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళాకు 10 పాసైన, ఆ పై చదువులు చదివిన అర్హులని తెలిపారు. గ్రామ పోలీస్ వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో మీ వివరాలు నమోదు చేసుకోగలరని తెలిపారు.100 కంపెనీ లలో 2500 ఖాళీలు కనీస వేతనం 13000 ల వరకు ఉంటుందని తెలిపారు. రెస్యూమ్ 10 కాపీలతో హాజరు కావాలని, ఎటువంటి ఎంట్రీ ఫీజులేదని, నేరుగా ఇంటర్వ్యూలు అదే రోజు ఎంపిక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 10వ తరగతి నుండి డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్ వరకు అన్ని అర్హతలకు అవకాశాలు ఫార్మా, ఐటీ, హెల్త్కేర్, రిటైల్, బ్యాంకింగ్, ఇతర రంగాల్లో ఉద్యోగాలు మీ భవిష్యత్తు సంబంధించిన ఉద్యోగాలు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాజాపేటలో డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

నవతెలంగాణ-రాజాపేట

తెలంగాణ వ్యాప్తంగా ప్రయివేట్ డిగ్రీ,పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుండి ప్రారంభమైన డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించాలని తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ పిలుపు మేరకు రాజాపేట లో ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు శ్రీ సరస్వతీ డిగ్రీ కళాశాల రాజాపేట ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కళాశాల ఎదుట ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అధ్యాపకులు, విద్యార్థులు నిరసన తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు గత నాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

హెచ్‌సీయూ భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పొద్దు

- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్**

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు చలో సెక్రటేరియట్ ముట్టడిని సంగర్భంగా ముందస్తు అరెస్టులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్ ముట్టడినీ సందర్భంగా తెల్లవారుజామున 6 గంటలకు జిల్లా అధ్యక్షులు చింతల శివ, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టణ అధ్యక్షులు నేహాల్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆ భూమి



నేడు ఔషధ మొక్కలతో పాటు ఇతర వృక్షజాలం, జంతుజాలంతో అటవీ భూమిగా ఉన్న ఆ 400 ఎకరాల్లో అర్ధరాత్రి పూట ఇటాచీలు, జెసిబి లను పంపి చదును చేస్తున్న సమయంలో నెమలులు, జింకలు, పక్షులు ఇతర జీవరాశుల యొక్క ఆహాకారాలు ముఖ్యమంత్రికి వినబడట్లేదా అని అన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రభుత్వం వందలాది ఎకరాల భూమిని యూనివర్సిటీకి అప్పజెప్పితే ప్రస్తుత ముఖ్యమంత్రి అట్టి భూములను తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నాడన్నారు, ఈ తప్పుడు నిర్ణయాలను, విధానాలను సర్వత్రా ఖండించాలని అన్నారు. యూనివర్సిటీకి సంబంధించిన భూములను కాపాడుకునే ప్రయత్నంలో ఆ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ప్రతిఘటిస్తుంటే ప్రభుత్వం పోలీసుల చేత లాఠీచార్జీలు చేయించడం, అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల లో కుక్కడం చూస్తుంటే ఇది ప్రజా పాలన కాదని, నియంత పాలనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం), దాని అనుబంధ ప్రజా సంఘాలకు సంబంధించినటువంటి నాయకులను ఇంటి వద్దకు వెళ్లి ముందస్తు అరెస్ట్‌లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని అట్టి భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యొక్క నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు పెట్టిన కేసులను వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని విడాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

చట్టాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-భువనగిరి



బాలల హక్కులు, గర్భస్థ శిశు లింగ నిర్ధారణను నిషేధించే చట్టం, బాల్య వివాహల నిషేధ చట్టం, గృహహింస బాధితులకు ఇచ్చే పరిహార చట్టాలు, పథకం మొదలగు వాటిపై అంగన్వాడీ టీచర్లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఏ మాధవి లత లీగల్ ఎయిర్ కౌన్సిల్ ప్రకాష్ రెడ్డి లో వివరించారు. గురువారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవి లతా బీబీనగర్ ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లకు సూపర్వైజర్లకు న్యాయవిజ్ఞాన సదస్సును బాలిక సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవి లత బీబీనగర్ ఐ. సి. డి. ఎస్. అంగన్వాడి టీచర్లు, సూపర్ వైజర్లకు న్యాయ విజ్ఞాన సదస్సును యం. పి. డి. ఒ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించి, సదస్సులో పాల్గొన్న అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. బాలిక సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ మైనర్ బాలికల పరిరక్షణ, సంస్థ అందిస్తున్న సేవలు వాటిపై వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ప్రకాశ్ రెడ్డి వివిధ చట్టాలలో, రాజ్యాంగములో మహిళలకు కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. అదనపు సి డి పి ఒ రమ సంస్థ అందిస్తున్న సేవలపై వివరించారు. ఈ కార్య క్రమములో సి డబ్ల్యు. సి సభ్యులు రుద్రమదేవి, బీబీనగర్ అంగన్వాడి సూపర్ వైజర్ లలిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్పీఐ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణప్రసాద్

నవతెలంగాణ-పెద్దవూర



తెలంగాణ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా నల్గొండ జిల్లా పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ కృష్ణ ప్రసాద్‌ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ సేవా కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రమేష్ చంద్ర,జాతీయ అధ్యక్షుడు సతీష్ గైక్వాడ్ హైదరాబాద్ లోని ఆర్పీఐ కార్యాలయంలో గురువారం ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చంద్ర మాట్లాడుతూ అసాధారణమైన పరిపాలనా సామర్థ్యాలు, చిత్తశుద్ధి, సరళత, అలుపెరగని మనస్తత్వం గల కృష్ణ ప్రసాద్ ఎంపిక అనువార్య మైనదని అన్నారు. మర్యాదపూర్వకమైన ప్రజల కదలిక, బాధల పట్ల సానుభూతి మరియు హక్కు కోసం పోరాడటం వంటి కార్యక్రమాలు చేపట్టినందుకు గాను పెరమాళ్ల కృష్ణ ప్రసాద్ కు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ హైకమాండ్ నిబంధనల ప్రకారం మర్యాద, క్రమశిక్షణతో వుంటూ మ్యానిఫెస్టోకు కట్టుబడి ఉంటానని తెలిపారు.

సామాజిక న్యాయ సాధన వారోత్సవాలను జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ**

నవతెలంగాణ-క్లాక్‌టవర్



భారత కార్మికోద్యమ నేత కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమాజంలో స్వేచ్ఛ సమానత్వం కుల వివక్షకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల వర్ధంతి జయంతుల సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సామాజిక న్యాయ సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో అన్ని యూనియన్లు మండల కేంద్రాల్లో ఈ నెల 6 బీటీ రణదీవే వర్ధంతి, 8,910 తేదీల్లో సామాజిక సంఘీభావ పండ్ సేకరణ, 10న విమల రణదీవే జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపులే జయంతి, 13న సామాజిక న్యాయసాధన బైక్ ర్యాలీలు,14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలని కోరారు.

నాంపల్లి : భారత కార్మికోద్యమ నేత బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తితో మతోన్మాదానికి, కులవివక్షకు,కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టే చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాల్సిన బాధ్యతను తీసుకుందని పేర్కొన్నారు. అందులో భాగంగా జరుగుతున్న సామాజిక న్యాయ సాధన క్యాంపైను జయప్రదం చేయాలని కోరారు.

గాలివాన బీభత్సం

నవతెలంగాణ-తుర్కపల్లి

ఈదురు గాలులు, అకాల వర్షంతో తుర్కపల్లి మండలంలో మామిడి నేల రాలింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గురువారం సాయంత్రం ఈదురుగాలులు వీచాయి. మామిడి పంట చేతికందే సమయానికి ఈదురుగాలులతో కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా దాదాపు 100 ఎకరాలకుపైగా మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయాగ్రామాల రైతులు కోరారు.గ్రామంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.రోడ్డు మీదే చెట్లు కూలిపోవడంతో చాలా సేపు రహదారిలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. చెట్టు నెలకొరగంతో విద్యుత్ స్తంభం విరిగిపోయి వైర్లు తెగిపోయాయి.నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయాగ్రామాల రైతులు కోరారు.

తహసీల్దార్ బదిలీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తహసీల్దార్ మామిడి కృష్ణ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భువనగిరి కలెక్టరేట్లో సూపరింటెంట్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి నారాయణపురం తాసిల్దార్‌గ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. 2023 ఆగస్టు 1న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మహబూబ్నగర్ జిల్లాలోని ఓ మండలం నుంచి బదిలీపై వచ్చిన మామిడి కృష్ణ ఇక్కడ తాసిల్దార్ విధులు నిర్వహిస్తున్నారు.ఎన్నికల అనంతరం ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే బదిలీపై వెళ్లాల్సి ఉన్నా కొంతమంది రాజకీయ నాయకులు అధికారులు అండదండతో ఇక్కడే పని చేస్తున్నారు. గత కొంతకాలంగా కొంతమంది రాజకీయ నాయకులకు, ఉన్నతాధికారులకు ఈయన వ్యవహారం నచ్చనట్లు తెలుస్తుంది.దీంతో గురువారం కొంతమంది అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా బదిలీ చేసినట్లు ప్రచారం జరుగుతుంది.

రైతుకు అందని మద్దతు ధర

కేవలం రూ.2200లకు ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్స్

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైస్ మిల్లర్లు ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంలేదని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం బీసీ భవన్‌లో.నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్క ప్రాంతాల్లో వ్యవసాయదారులు అందరు మిర్యాలగూడలో రైస్ మిల్లులకు ధాన్యం అమ్ముతున్నారన్నారు. గతంలో 2700 ధాన్యానికి ధర పలికినప్పటికీ నేడు మాత్రం 2200 మాత్రమే ధాన్యానికి ధర చెల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో రైస్ మిల్లర్లు సిండికేట్‌గా మారి. రోజువారీగా ధాన్యం ధరలు తగ్గిస్తున్న కూడా ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని పేర్కొన్నారు..మార్కెట్లో బియ్యం ధర 6000 రూపాయలు పలుకుతున్నప్పటికీ రైతు దగ్గర దాన్యం మాత్రం 2200 కి మాత్రమే కొనుగోలు చేయడంతో రైతుల కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయిందన్నారు.అధికారులు స్పందించి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దాసరాజు, సిద్ధం రాజు, నాయిని భాస్కర్, గంగాధర్, అంజి గౌడ్, ఉపేందర్, సుదర్శన్.. తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజా సంఘాలలో విరివిగా చేరాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజా సంఘాలలో విరివిగా చేరాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం రైతు, మహిళా, యువజన, వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తి సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జరిపే ఆందోళన, పోరాటాల కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా,మండల కమిటీసభ్యులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,బెలిజ మల్లయ్య,మర్రి లక్ష్మి, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మోటార్ మెకానిక్ ఆత్మహత్య ?

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఆర్థిక ఇబ్బందులతో మోటార్ మెకానిక్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం 5 గంటల సమయంలో మండలంలోని అక్కేనపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కేనపల్లి గ్రామానికి చెందిన ఆకవరం ఉపేంద్రచారి(45) మోటార్ మెకానిక్ షాపు పెట్టుకున్నాడు. షాపు సరిగా నడవకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధకు తాళలేక ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఆకవరం ఉమాదేవి ఫిర్యాదు మేరకు నార్కట్ పల్లి ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భార్య భర్తల మధ్య చిన్న గొడవతో మనస్థాపానికి గురై ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...గురువారం చౌటుప్పల్ పట్టణం కర్ర భారతి(27) భర్త వాసుదేవరావు దివిస్ కంపెనీలో వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారు. చౌటుప్పల్ పట్టణంలోని గణేశ్ నగర్‌లో నివాసముంటున్నారు. (వారి సొంత గ్రామం శ్రీకాకుళం జిల్లా) భార్యభర్తల మధ్య కుటుంబ కలహాలు నెలకొన్నాయి. మనస్థాపానికి గురైన భారతి ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

యువ వికాసం దరఖాస్తు చేసుకోండి ఇలా

- **14 వరకు నమోదుకు అవకాశం.**
- **జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,టీ విజయేందర్ రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్రంలోని ముస్లింలు, క్రిష్టియన్లు, సిక్కులు, పార్సీలు, బౌద్ధులు ,జైనులు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించింది. ఈ పథకం కింద మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ఆర్థిక సంవత్సరం 2024-25 ప్రణాళికను ఆమోదించినది. కావున నల్లగొండ జిల్లాలో అర్హత , ఆసక్తి కల వారు ఓబి ఎంఎంఎస్. ఆన్ లైన్ పోర్టల్ https://tgobmm-snew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును.జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,టీ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.

అర్హత ప్రమాణాలు

గ్రామీణ ప్రాంతాలు: సంవత్సరానికి రూ.1,50,000, పట్టణ ప్రాంతాలు: సంవత్సరానికి రూ.2,00,000 (మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీలు).రేషన్ కార్డు వివరాలు దరఖాస్తు ఫారమ్‌లో ఇవ్వబడతాయి మరియు రేషన్ కార్డ్ అందుబాటులో లేని సందర్భాలలో మాత్రమే, అభ్యర్థి మీసేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకర పత్రాన్ని సమర్పించాలి.

వయో పరిమితి

వ్యవసాయేతర పథకాలకు 21 - 55 సంవత్సరాలు (అమలు చేసిన సంవత్సరం జూలై 1" నాటికి) వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 21 - 60 సంవత్సరాలు.

అవసరమైన పత్రాలు

ఆధార్ కార్డ్ రే రేషన్ కార్డ్ (లేదా) ఆదాయ ధృవీకరణ పత్రంకుల ధృవీకరణ పత్రం డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాల కోసం)పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాల కోసం) వికలాంగులు సదరం సర్టిఫికెట్.

పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోగ్రాఫర్ నీ ర్థారణ. ఎంపిక (మండల స్థాయి కమిటీచే ధృవీకరించబడింది)

షరతులు

ఐదు సంవత్సరాల వ్యవధిలో ఒక కుటుంబం ఒక స్వయం ఉపాధి పథకానికి పరిమితం చేయబడుతుంది.

వీరికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది

మొదటి సారి ఈఎస్ఎస్‌ని పొందుతున్న అభ్యర్థులు

మహిళా అభ్యర్థులు (మొత్తం లక్ష్యంలో కనీసం 25) ముఖ్యంగా ఒంటరి , వితంతువులు,వైకల్యాలున్న వ్యక్తులు (కనీసం 5శాతం)

తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులు , ఎస్సీ సబ్ వర్గీకరణ ఉద్యమం.స్వయం ఉపాధిలో ఇప్పటికే ఉన్న నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు .

నమోదు , దరఖాస్తు ప్రక్రియ

అభ్యర్థులు తప్పనిసరిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి, అవసరమైన పత్రాలతో పాటు హార్డ్ కాపీని మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్/జోనల్ కమిషనర్ కార్యాలయం (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాల్సి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దరఖాస్తుదారులకు సహాయం చేయడానికి మండల ప్రజాపాలన సేవా కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయబడింది. లబ్దిదారుడు ఆర్థికంగా లాభసాటిగా ఉండే తనకు నచ్చినది ఏదైనా స్కీము ఎంచుకోవచ్చు. ఈ నమోదు ప్రక్రియ తేది. 14.04.2025 వరకు అందుబాటులో వుంటుంది అని టీ విజయేందర్ రెడ్డి , జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి నల్లగొండ తెలియచేశారు.మరిన్ని వివరాల కొరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయము, నల్లగొండ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నవ తెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మండలంలో కొలనుపాక గ్రామం సర్వేనెంబర్ 8లో మూడెకరాల భూమి ని అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దారు వినయ్‌కి పేదలకు భూములు పంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, భూ పోరాట కమిటీ సభ్యులు ,యాట ఉపేందర్, మోతే భవాని సంపత్ ,పార్వతి, కావడి మౌనిక, యాదమ్మ ,క్రాంతి కుమార్, ఉప్పలమ్మ, సరిత ,విజయ, సుశీల, నవీన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన మృతదేహాలు లభ్యం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



భూదాన్ పోచంపల్లి దేశ్ముఖ గ్రామం శివారులో ఈతకు వెళ్లి క్వారీ గుంతలో గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యమైనాయి. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన జతిన్ 18 ఏండ్లుగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బొడ్డు శ్యామ్ చరణ్ 18 ఏండ్లుగా విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్నారు. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం ఇంటి నుంచి బైకులపై కాలేజీకి వచ్చారు. కాలేజీ నుండి మధ్యాహ్నం బయల్దేరిఈత కొట్టేందుకు కళాశాలకు అర కిలోమీటర్ దూరంలో ఉన్న సాయి వికాస్ స్టోన్ క్రషర్ క్వారీ వద్దకు వెళ్లారు .వీరితోపాటు మరో ఇద్దరు విద్యార్థులు కలిసి క్వారీ వద్దకు వెళ్లి ఈతకు కొట్టేందుకు గుంతలోకి దిగారు .ఈత రాకపోవడంతో మునిగిపోవడం నిర్మానుష్య ప్రాంతం కావడంతో అక్కడ ఎవ్వరు కనిపించకపోవడంతో స్నేహితులు చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు స్థానికులు అక్కడికి చేరుకొని రాత్రి వరకు గాలింపు ముమ్మరం చేసి మృతదేహాలను బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

మంటిస్సోరి స్కూల్లో ఆంగ్ల భాషపై వర్క్ షాప్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఆంగ్లభాష అభివృద్ధికి సహాయపడే ఒక ఆంగ్లభాషకు సంబంధించిన వర్క్ షాపు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా భాషా నైపుణ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. ఉన్నత తరగతి విద్యార్థులు విద్య యొక్క ప్రాముఖ్యతపై సమూహ చర్చ హోంవర్క్ ఆవశ్యకతపై చర్చ నిర్వహించారు. ప్రాథమిక విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి వివిధ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. డిఫెన్స్ అకాడమీ నుండి ఇంగ్లీష్ ప్రొఫెసర్ అయిన మిస్ గుండ్ల శారద నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు మంచి ఇంగ్లీష్ మాట్లాడటం ఎలాగో ప్రేరేపించారు. ఇంగ్లీష్ వర్క్‌షాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా పంపిణీ చేశారు. గ్రామ స్థాయిలో మంచి ఇంగ్లీష్ విద్యను అందించేందుకు మా పాఠశాల మాంటిస్సోరి ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటుంది, అని కరస్పాండెంట్ ఇ ధశరత్ గౌడ్ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయిన విజయ లక్ష్మి , బాలసిద్దులు, బిబిస్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల హామీ మేరకు అర్హులైన మహిళలందరికీ రూ. 2500 ఇవ్వాలి

నవతెలంగాణ-చండూరు

ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు రూ.4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా రూ. 2500 రూపాయలు ఇవ్వాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు, 7వ వార్డు లలో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు, పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, తోకల రవీందర్, గన్నవరం నాగరాజు, భూతు ప్రధాన కార్యదర్శి కల్లెట్ల నాగరాజు,తేజ తదితరులు పాల్గొన్నారు.

గొలనుకొండ సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గోలనుకొండ గ్రామ పరిధిలో తేదీ 04 శుక్రవారము సబ్‌స్టేషన్లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ 5ఎం విఏ నుండి, 8 ఎంవిఏ, పెంపు మార్పు చేసే పనులు ఉన్నా కరణంగా ఉదయం 10 నుండి 4 గంటలపాటు ఎల్సి తీసుకొని ఉన్నట్లు మండల విద్యుత్ అధికారి వెంకటేష్ గురువారం విలేకరులకు ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గొలనుకొండ, వంచగూడెం, మాటూరు, శర్బానాపూర్, అమ్మనబోలు గ్రామ వినియోగదారులకు సరఫర నిలిపివేయబడునని తెలియజేశారు. పై విషయాన్ని గమనించి వినియోగదారులు సహకారించగలరని కోరారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-రామన్నపేట

చలో సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్‌లను ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ కేటాయించాలని, ఉస్మానియా యూనివర్సిటీలో ఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ విద్యార్థుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రములో ప్రజలకు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అవగాహనా కార్యక్రమం చేపట్టారు. వేసవి కాలం దృష్ట్యా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారి పట్ల జాగ్రత్త వహించాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అదేవిధంగా యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు వంటివి సేవించకూడదని అనవసరంగా మద్యం బారిన పడి అనారోగ్యాల బారిన పడతారని ఇటీవల చైన్ స్నాచింగ్ దొంగలు ఎక్కువయ్యారని మీ ఇళ్లలో విలువైన వస్తువులు జాగ్రత్తగా పెట్టుకోవాలని ఎక్కడైనా వెళ్తే ఇంటికి తాళం వేసి ఎప్పుడూ నిఘా పెట్టాలని లేనిచో దొంగతనాలు జరిగే ప్రమాదం ఉన్నదని చిన్న పిల్లలను ఎత్తుకెళ్లె దొంగలు ఉన్నారని మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు.